రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com
ప్రకాశం
జిల్లా వార్తలు



✳ మహానాడు నిర్వహణలో జిల్లా ఫస్ట్ ✳ రాష్ట్రంలో నాలుగవ స్థానం ✳ స్వీయ పర్యవేక్షణలో సమర్థవంతంగా మహానాడు నిర్వహణ ✳ కృషి, పట్టుదల గల నాయకుడిగా గుర్తింపు ✳ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుపై ప్రశంసల వర్షం ✳ నియోజకవర్గ వ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభమైన మహానాడు ✳ ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో సందడిగా వేడుకలు ✳ 12 క్లస్టర్లలో ప్రత్యేక వేదికల ఏర్పాటు ✳ ఎన్టీఆర్‌కు ఘన నివాళి ✳ నియోజకవర్గ వ్యాప్తంగా సత్తాచాటిన పసుపు సైన్యం



# తొలిరోజు.. మహానాడు.. సక్సెస్!

**కందుకూరు, మే 27 (జాతీయ వార్త):** మహానాడు తొలిరోజు కందుకూరు నియోజకవర్గంలో అట్టహాసంగా సాగింది. నియోజకవర్గంలో మొత్తం 12 క్లస్టర్లు ఉండగా 8806 మంది హాజరై రాష్ట్రస్థాయిలో నాలుగవ స్థానంలో జిల్లాలో నెంబర్ వన్ స్థానాన్ని చేరుకుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లు ఉండగా అందులో కందుకూరు పట్టణం 6వ క్లస్టర్ లో 2555 మంది హాజరై రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచింది ఇంటూరి సమర్థవంతమైన కార్యాచరణ కృషి, పట్టుదలకు ఈ మహానాడు వేదిక అయింది. ఈ ఏడాది మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తుండ దంతో... నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో ప్రత్యేక వేదికలు ఏర్పాటుచేసి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ప్రతిచోటా అన్ని వర్గాల ప్రజలు... ముఖ్యంగా మహిళలు, యువకులు, ఎన్టీఆర్ అభిమానులు వేలాదిగా తరలివచ్చి వేడుకల్లో పాలుపంచుకున్నారు. నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా, ఆయనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. కందుకూరు పట్టణంలో వెంగమాంబ, నాయీ, లక్ష్మీతిరుమల, అలావారి కళ్యాణ మండపాల్లో మహానాడు నిర్వహించారు. అలాగే లింగసముద్రంలో వేముల అంజయ్య కళ్యాణమండపం, ఉలవపాడులో భోగినేని చెంచురామానాయుడు కళ్యాణమండపం, గుడ్లూరులో గుండా ఆదిశేషయ్య వరలక్ష్మమ్మ గార్ల కళ్యాణమండపం, గొల్ల కంటయ్య లక్ష్మమ్మ గార్ల కళ్యాణ మండపాల్లో జరిగిన వేడుకలకు పసుపు తమ్ముళ్లు పోటెత్తారు. కందుకూరులోని లక్ష్మీ తిరుమల కళ్యాణ మండపంలో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. తరువాత నియోజకవర్గంలోని అన్ని క్లస్టర్లలో జరిగిన వేడుకలకు ఆయన హాజరై, అక్కడ కార్యక్రమాలను పరిశీలించడంతోపాటు శ్రేణులను ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , యువ నాయకులు నారా లోకేష్ , ఇతర నేతల ప్రసంగాలు, రాజకీయ తీర్మానాలు, ఇతర కార్యక్రమాలను... ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ల ద్వారా నాయకులు కార్యకర్తలు వీక్షించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వివిధ కార్యక్రమాలు జరిగాయి. ముందుగా ప్రతిచోట పార్టీ జెండాలను ఆవిష్కరించిన తర్వాత చీ= విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ సభ్యత్వ కార్డుల ద్వారా, ఎమ్మెల్యే సహా ప్రతి ఒక్కరూ మహానాడులో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల మీూా నాగేశ్వరరావు పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.... తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ప్రజలకు కూడు, గూడు, గుడ్డ తప్పనిసరిగా అందించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి, ఎవరు ఊహించని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని చెప్పారు. మొదట సినిమాలు, ఆపై రాజకీయరంగంలో తిరుగులేని నేతగా ఎదిగారని అన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఆయన తెచ్చిన సంస్కరణలు, ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎంతోమంది విద్యావంతులు, మహిళలకు టిక్కెట్లు ఇచ్చి, వారిని చట్టసభలకు పంపిన ఘనత ఎన్టీఆర్ దని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వారసుడిగా చంద్రబాబునాయుడు అమలు చేసిన పథకాలు, అనుసరించిన విధానాలు... ఆంధ్ర రాష్ట్ర దశాదిశను సమూలంగా మార్చాయన్నారు. హైదరాబాద్ ను గుర్తుకుతెచ్చుకుంటే, చంద్రబాబు విజనరీ ఏంటో తెలుస్తుందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత, చంద్రబాబు ముందుచూపుతో లెక్కపెట్టలేనని పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. అమరావతి, పోలవరం, పట్టిసీమ, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఐటీ హబ్, సీఎం రిలీఫ్ ఫండ్, అన్న క్యాంటీన్లు....ఇలా చెప్పుకుంటూ పోతే, చంద్రబాబు రికార్డులు చాలా ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. యువగళం పాదయాత్రతో లోకేష్ తన పవర్ చూపించారని, రాష్ట్రానికి భవిష్యత్తు నాయకుడు ఆయనేనని, మనమందరం లోకేష్ నాయకత్వంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కందుకూరు నియోజకవర్గంలో ఈ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి గురించి తాను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని ఎమ్మెల్యే ఇంటూరి అన్నారు. 20 ఏళ్లలో ఎవరూ చేయలేని అభివృద్ధిని తాను చూపించానని, ఈ యజ్ఞం వచ్చే మూడేళ్లపాటు పెద్ద ఎత్తున జరగబోతుందని తెలిపారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, రోడ్డు విస్తరణ పనులు, సీసీ మరియు తారు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, బ్రిడ్జిలు, కొత్త ఆలయాల నిర్మాణం, 100 ఎకరాల్లో మీూవీజు పార్కు, ఇండోసోల్ మరియు బిపిసిఎల్ పరిశ్రమలు, వందల ఎకరాల ప్రైవేటు భూములపై నిషేధం ఎత్తివేయడం, తాగునీటి సమస్య శాశ్వత నివారణ లాంటి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, నారా లోకేష్ గారి సహకారంతో చేపట్టినట్లు తెలిపారు. సుమారు 12 కోట్ల రూపాయలతో 1300 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించడం ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. మహానాడు రెండవ రోజున శుక్రవారం పసుపు సైనికులు మరింత ఉత్సాహంతో పాల్గొని మహానాడు ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అన్నిచోట్ల కార్యకర్తలకు భోజన వసతులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ పరిశీలకురాలు మట్టం శ్రావణి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వడ్డెళ్ళ రవిచంద్ర, చిలకపాటి మధు, గొంది నరసింగరావు, బొడ్డులూరి కొండలరావు బెల్లం కృష్ణమోహన్, వాసు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పార్టీ సీనియర్ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, చల్లా శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, గ్రామ, వార్డు అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



## ప్రకాశం



## లింగసముద్రంలో మహానాడు..

**లింగసముద్రం, మే 27 (జాతీయ వార్త):** మండల కేంద్రం లింగసముద్రం లో వర్చువల్ గా నిర్వహించిన మహానాడు తొలి రోజు బుధవారం అట్టహాసంగా జరిగింది. మండల టిడిపి అధ్యక్షుడు పూరిమెట్ల గురునాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ మహానాడు కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,మహిళలు భారీ ఎత్తున హాజరయ్యారు. స్థానిక వివేముల అంజయ్య కళ్యాణ మండపంలో. డిజిటల్ స్క్రీన్ ల పై మహానాడు కార్యక్రమాన్ని పార్టీ స్థానిక నేతలు తో కలిసి కార్యకర్తలు, అభిమానులు వీక్షించారు. మధ్యాహ్నం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జరుగుతున్న వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు చిత్రపటానికి నాయకులతో కలిసి ఎమ్మెల్యే నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహానాడు సమావేశాన్ని వీక్షించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి మహానాడుకు భారీ ఎత్తున పార్టీ శ్రేణులు హాజరు కావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు పూరిమెట్ల గురునాథం, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ముల్లపాటి బుజ్జమ్మ, మాజీ జడ్పీటిసి పూరిమెట్ల ప్రభావతి, మాజీ సర్పంచ్ కూరపాటి మాధవి, చిట్టా బత్తిన త్రివేణి, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు పూరిమెట్ల మాల్యాద్రి, అడపా రంగయ్య, వంకాయలపాటి మాల్యాద్రి, గొర్రెపాటి సాంబయ్య, షేక్ నాయబ్ రసూల్, షేక్ రఫీ, సోంపల్లి మనోహర్, పంగా చేన్నప నాయుడు, రాజారపు మాలకొండయ్య, ఉట్లపల్లి పెద్ద మాధవరావు, నారేబోయిన నారాయణ, అడపా నరసయ్య, ఏలిపాటి శ్రీనివాసులు, బొజ్జ శ్రీను, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు,స్థానిక గ్రామాల నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమం లో పాల్గొన్నారు. అందరికి బోజన ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు మహానాడు కార్యక్రమం తెలుగు తమ్ముళ్ళ లో ఉత్సాహం నింపింది.







# గుడ్లూరులో మహానాడు విజయవంతం




**గుడ్లూరు, మే 27 (జాతీయ వార్త):** మండల కేంద్రం గుడ్లూరు లో వర్చువల్ గా నిర్వహించిన మహానాడు తొలి రోజు బుధవారం విజయవంతంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ మండల ఇంచార్జ్ గుర్రం మాల్యాద్రి పర్యవేక్షణలో మండల టిడిపి అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ మహానాడు కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,మహిళలు భారీ ఎత్తున హాజరయ్యారు. క్లస్టర్ 8,9 లలో స్థానికంగా ఉన్న 2 కళ్యాణ మండపాలు పూర్తి స్థాయిలో నిండిపోయాయి. డిజిటల్ స్క్రీన్ ల పై మహానాడు కార్యక్రమాన్ని పార్టీ స్థానిక నేతలు తో కలిసి కార్యకర్తలు, అభిమానులు వీక్షించారు. మధ్యాహ్నం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రెండు కళ్యాణ మండపాలలో జరుగుతున్న వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు చిత్రపటానికి నాయకులతో కలిసి ఎమ్మెల్యే నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహానాడు సమావేశాన్ని వీక్షించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి మహానాడుకు భారీ ఎత్తున పార్టీ శ్రేణులు హాజరు కావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, కందుకూరు ఏఎంసి వైస్ చైర్మన్ పొట్టేళ్ల మురళి, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు ఉమ్మినేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, మేకల మాల్యాద్రి, తెలుగుదేశం పార్టీ గుడ్లూరు అధ్యక్షులు ఉన్న వెంకటేశ్వర్లు,గుడ్లూరు మాజీ సర్పంచ్ మేకపోతుల రాఘవులు, కాకుమాను మాధవరావు,రావూరి వేణు, పువ్వాడి వేణు, దామా వెంకటేశ్వర్లు, చెన్నారెడ్డి మహేష్, కారసాల శ్రీనివాసులు, గద్దగుంట శ్రీనివాసులు, కృష్ణ, నరాల మాలకొండ రెడ్డి,స్థానిక గ్రామాల నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమం లో పాల్గొన్నారు. అందరికి బోజన ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు మహానాడు కార్యక్రమం తెలుగు తమ్ముళ్ళ లో ఉత్సాహం నింపింది.



























జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



**ప్రకాశం**

## అట్టహాసంగా మహానాడు ప్రారంభం





**వలేటివారిపాలెం మే27 (జాతీయ వార్త):** వలేటివారిపాలెం మండలంనకు సంబంధించిన మహానాడు కార్యక్రమం ఈరోజు కందుకూరులో గల ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహ మరియు క్లస్టర్ 1 ఇంచార్జ్ కాకుమాని హర్ష క్లస్టర్ 2 ఘట్టమనేని లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో మహానాడు వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు ముందుగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి మండలంలో అన్ని గ్రామాల నుంచి భారీగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారు అక్కడ సభ్యత్వం కార్డ్ ఐడి నెంబర్ ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త నమోదు చేయించుకున్నారు అనంతరం మెడికల్ క్యాంపు కూడా నిర్వహించారు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భోజన వసతి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల యూనిట్ ఇన్చార్జిలు పార్టీ అధ్యక్షులు బిఎల్ఏలు అనుబంధ సంఘాల కమిటీ, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.



## విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులు

**ఉలవపాడు, మే 27 (జాతీయ వార్త):** పుస్తక పఠనంతో పాటు చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్నారని గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలిపారు. ఉష్ణోగ్రత అధికంగా ఉండడంతో చిన్నారులు బయట ఎండలో సంచరించకుండా శాఖా గ్రంధాలయానికి పంపిస్తే చదువుతోపాటు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, నీతి కథల పుస్తకాలు చదివించి పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసే క్రమంలో వారికి స్పీడ్ వాక్ పోటీలు ఆటపాటలుగా చిన్నారులకు నేర్పిస్తున్నామని దాసరి కోటేశ్వరరావు తెలిపారు. శాఖా గ్రంధాలయానికి హాజరైన చిన్నారులకు షేక్ కరిముల్లా డైరీ మిల్క్ కేక్స్ మరియు చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆయనకు గ్రంథపాలకుడు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారి మురారి కుటుంబానికి అండగా ఉంటాం



**ఉలవపాడు, మే 27 (జాతీయ వార్త):** చాకిచెర్ల పెద్ద పట్టపు పాలెం గ్రామానికి చెందిన సున్నపు కొండయ్య కుమారుడు మురారి ఇటీవల పాము కాటుకు గురై మరణించాడు. వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి.. చనిపోయిన మురారి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి అండగా ఉంటామని, వారి పిల్లల చదువు విషయంలో సహకారం అందిస్తామని ధైర్యమిచ్చారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ కొక్కిలగడ్డ వెంకట కృష్ణారావు, సోమయ్య, జయరాజు, రామాల కృష్ణారెడ్డి, పీతా రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి



**గుడ్లూరు, మే 27 (జాతీయ వార్త):** కుక్కల గుంపు దాడిలో 15 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని జానకంపేట గ్రామంలో బుధవారం జరిగింది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుండ్లపల్లి చిన్న బ్రహ్మయ్య గొర్రెలు, మేకలను మేపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. మంగళవారం తన గొర్రెలను, మేకలను ఇంటికి సమీపంలో ఉన్న దొడ్డిలో తొలి వచ్చాడు. గ్రామంలో తిరుగుతున్న కుక్కల గుంపు దొడ్డి లోకి చోరపడి గొర్రెలు, మేకల పై విచక్షణారహితంగా దాడి చేశాయి. వాటి దాడిలో 15 గొర్రెలు మేకలు మృత్యువాత పడ్డాయి. గొర్రెల అరుపులు విని అక్కడికి వెళ్లిన చిన్న బ్రహ్మయ్య గొర్రెలు చిందర వందరగా పడి మృతి చెంది ఉండడాన్ని గమనించాడు. వెంటనే విషయాన్ని పశుసంవర్ధక శాఖ సిబ్బందికి సచివాలయ సిబ్బందికి సమాచారం అందించాడు. వారు వచ్చి వాటిని పరిశీలించారు. కుక్కల దాడిలో జీవనాధారమైన గొర్రెలు మృతి చెందడం పై చిన్న బ్రహ్మయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. వాటి విలువ సుమారు రూ 1.5 లక్షలు ఉంటాయని బాధితుడు తెలిపాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన కోరారు.

# గడువులోగా రామాయపట్నం పోర్ట్ పూర్తిచేయాలి

* జిల్లా కలెక్టర్ పి రాజబాబు



**గుడ్లూరు, మే 27 (జాతీయ వార్త):** ప్రకాశం జిల్లాకు తలమానికంగా మారనున్న రామాయపట్నం పోర్ట్ మొదటి విడత నిర్మాణ పనులు నిర్దిష్టమైన గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ .పి.రాజాబాబు, సంబంధిత పోర్టు అధికారులను, ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి లతో కలసి రామాయపట్నం పోర్టును సందర్శించి, పోర్టు నిర్మాణ పనులను, పోర్టు నిర్వాసితులకు నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను పరిశీలించి, సంబంధిత పనులు నిర్దిష్టమైన గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలుత జిల్లా కలెక్టర్ రామాయపట్నం పోర్టు పరిధిలోని కర్లపాలెం గ్రామ నిర్వాసితులకు తెట్టు వద్ద నిర్మిస్తున్న పునరావాస కాలనీని సందర్శించి నిర్మాణ పురోగతిని పరిశీలించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తెట్టు నుండి పోర్టు వరకు చేపడుతున్న రైల్వే లైన్ పనులను పరిశీలించారు. తదుపరి సాలిపేట లోని ఎస్.టి కాలనీ ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాలిపేట లోని రమణయ్య కు చెందిన రొయ్యల హేచరీని పరిశీలించారు. తదుపరి పోర్టు పరిపాలనా భవన నిర్మాణాన్ని, పోర్టు నిర్మాణ పనులను పరిశీలించి పోర్టు నిర్మాణ పనుల పురోగతి, భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పనుల పురోగతిని అధికారులు, పోర్టు నిర్మాణ కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టరుకు వివరించారు. పనులు త్వరగా పూర్తయ్యాలా చర్యలు తీసుకోవాలని వారిని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చేవూరు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్' ప్రక్రియ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ విధానాన్ని పరిశీలించడంతో పాటు ఎంత శాతం ప్రక్రియ పూర్తి చేసారు, ఏ విధంగా చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దని, వంద శాతం ఓటర్ల మ్యాపింగ్ లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అత్యంత పారదర్శకత, నాణ్యత ఉండాలని, నిబంధనల ప్రకారం మ్యాపింగ్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ, రామాయపట్నం పోర్టు పరిధిలో చేపడుతున్న నిర్మాణ పనులను, అలాగే చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ ను పరిశీలించేందుకు రావడం జరిగిందన్నారు. పోర్టు నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని, నిర్మాణ పనులన్నీ శరవేగంగా జరుగుచున్నవని తెలిపారు. నిర్దిష్టమైన గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేసేలా పనులు చేపట్టడం జరుగుచున్నవన్నారు. గ్రామస్థులతో, పోర్టు అధికారులతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ కు సంబంధించిన యాప్ పని విధానాన్ని కూడా పరిశీలించడం జరిగిందని, సంబంధిత యాప్ కూడా బాగా పనిచేస్తున్నదని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో దాదాపు 80 శాతం మేర స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని తెలిపారు. పోర్టు నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మ్యారీ టైమ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాం, తహసిల్దార్ బాల కిషోర్, నవయుగ సంస్థ ప్రతినిధులు, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు అండగా ఉంటాం

* అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి
* వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు మధుసూదన యాదవ్



**కందుకూరు, మే 27 (జాతీయ వార్త):** పొగాకు రైతులకు సంఘీభావంగా బోర్డును సందర్శించి పొగాకు రైతుకు మేలు చేయాలని కోరిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులను బనాయించడం అత్యంత దుర్మార్గమైన చర్య దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణం రైతు ప్రతినిధులపై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రైతుల న్యాయమైన ఆందోళన పక్కదారి పట్టించాలని దురుద్దేశంతో రైతు నాయకుడు అని ముసుగులో ఉన్న అధికార పార్టీ నాయకుడిచేత తప్పుడు రిపోర్టు ఇప్పించి అక్రమంగా కేసులు బనాయించారు. పొగాకు బోర్డు వ్యవహారాలకు ఇతనికి ఉన్న సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్నాను. రైతుల పక్షాన నిలబడాల్సిన అధికార పార్టీ నాయకులే దొంగల ముసుగు తొడుక్కొని గిట్టుబాటు ధర రాకపోతే మా ప్రభుత్వానికి ఏమి సంబంధం అంటూ వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. పొగాకు రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాక అప్పుల భారంతో జీవితాలు తారు మారవుతుంటే అధికార పార్టీ నాయకులు రైతుల పైన అబండాలు వేస్తూ అక్రమ కేసులు పెట్టి భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. ముమ్మాటికి ఇది రైతు వ్యతిరేక చర్య రైతు పచ్చగా ఉండాలని భావించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను తక్షణం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతు ప్రతినిధులపై పెట్టిన ఈ అక్రమ కేసులను ఎత్తివేయకపోతే అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.

## అధికారులకు బూత్ లెవెల్ ఏజెంట్ల వివరాలు

**కందుకూరు, మే 27 (జాతీయ వార్త):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రాష్ట్రంలో జరుగుతున్న సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి బూత్ లెవెల్ ఏజెంట్ల వివరాలను బుధవారం ఆ పార్టీ బృందం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు సమర్పిస్తున్న బూత్ లెవల్ ఏజెంట్ల జాబితాలను అధికారికంగా ఆథరైజెడ్ చేసి బి.యల్.ఏ లకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు (ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు తనిఖీ చేసేటప్పుడు ఖచ్చితంగా రాజకీయ పార్టీల ప్రతినిధులైన బి.ఎల్.ఎలను కూడా తమ వెంట పెట్టుకుని వెళ్లే విధంగా ఎలక్ట్రోల్ ఆఫీసర్ గైడ్ లెన్స్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ కమిటీ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాశం కొండయ్య, జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ గేరా మనోహర్,ప్రచార రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, సోషల్ మీడియా మండల కన్వీనర్ మదన్మోహన్ రెడ్డి, ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షులు షేక్ రహీం, బీసీ సెల్ కానాల ప్రసాదు, కొత్తా.మహేష్,షేక్ సుల్తాన్, కరేటి సుబ్బారావు, నాగూరు తదితరులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546